# పాపం

**— గీతా సుబ్బారావు**

ఆఫీసునుంచి అప్పుడే ఇంట్లో అడుగుపెట్టాడు ప్రకాశం.

గదిలోనుంచి భార్య కేకలు.. అరుపులు వినిపిస్తున్నాయి. మామూలే... మళ్లీ కాస్త బి.పి పెరిగివుంటుంది అనుకున్నాడు—

అంతలో... కూతురు ఏడుపు వినిపించింది ప్రకాశానికి! గుండె గతుక్కుమంది.... ముగ్గురు మగపిల్లల తర్వాత... ఒక్కతే... ఆడపిల్ల. అల్లారుముద్దుగా చూసుకుంటున్నాడు. అలాంటి ముద్దుల కూతురు ఏడుపు వినగానే... విప్పుతున్న బట్టలు... తిరిగి అలాగే తొడుక్కుని... గబాగబా గదిలోకి పరిగెత్తాడు.

'చెప్పు! ఎవరో చెప్పు! చెప్పకపోతే నిన్ను నిలువునా నరికి.. పోగులు పెడతాను!' అంటూ వరలక్ష్మి చెంపలు టపటపా వాయిస్తోంది... భార్య.

ప్రకాశం చూస్తూ... చూస్తూ... భరించలేకపోయాడు.

'ఆగు! వరలక్ష్మి నీ కళ్లకి చిన్నపిల్లలా ఉందా?... ఈడొచ్చిన పిల్లని... కొడతావా?' అంటూ గదమాయించాడు ప్రకాశం.

'కొట్టడంకాదు! నరికేస్తాను!' అంది కోపాన్ని ఆపుకుంటూ భార్య.

'ఏం జరిగింది?'

'ఏం జరగకూడదో.. అదే జరిగింది!'

'చెప్పేదవరాదా?...'— కూతుర్ని దగ్గరకు తీసుకుని కళ్లు తుడుస్తున్నాడు ప్రకాశం.

'ఇక మనకి మిగిలింది ఏడుపే!... నీ ముద్దుల కూతురు నెలతప్పింది!!' అంటూ... మెల్లగా అరిచింది.

ప్రకాశం ఒక్కసారి రాయిలా అవాక్కయిపోయాడు.

'పిచ్చిపిచ్చిగా వాగకు! నీకు బీపీ... బాగా పెరిగింది!' కోపంగా అన్నాడు ప్రకాశం.

'సరిగ్గా వింటేనేమీకు పెరుగుతుంది! దానికి నెలతప్పింది! ఎవరూ.. ఏమిటి అంటే.. నాకేం తెలీదు.. అంటోంది! అలాంటిదాన్ని నరకాలా? చంపాలా? ముద్దు పెట్టుకోవాలా?' అడిగింది భార్య.

ఆ మాటలు విని క్షణంసేపు అలాగే ఉండిపోయాడు ప్రకాశం. అదిచూసి... కూతురు వరలక్ష్మి కంగారుపడి 'నాన్నా!' అంది.

'ప్రకాశం కూతుర్ని దగ్గరగా తీసుకొని 'కంగారు పడకమ్మా! నేను ఉన్నాముగా!' అన్నాడు. వరలక్ష్మి బావురుమంటూ... తండ్రి గుండెల్లో తలదాచుకొంది.

'చేసిన పాపం ఎలాగూ చేసింది! ఎవరో ఏమిటో చెప్పి చావడంలేదు!' విసుక్కుంది భార్య.

'పాపం చేసింది అదికాదు! మనం!' అన్నాడు ప్రకాశం.

'అవును! దాన్ని అలా అని నెత్తిన ఎక్కించుకోండి! మరో తొమ్మిదినెలల్లో పిల్లని కని ఇస్తుంది! ఊళ్ళోవాళ్ళంతా..' అంటూ భార్య మాట పూర్తికాకుండానే...

'కాంతం!' అని అరిచాడు ప్రకాశం. ఆ అరుపుకు... భార్య నోరు బంద్ అయిపోయింది!

'పాపం చేసింది మనం! మనం చేసిన పాపం... మన పిల్లలకి తగుల్తుంది..' మెల్లగా గొణిగాడు ప్రకాశం....

వరలక్ష్మిని తీసుకొని... తన గదిలోకి వెళ్లిపోయాడు.

కూతుర్ని తన మంచంమీద పడుకోబెట్టి... కళ్లు తుడిచి... 'కాసేపు పడుకో అమ్మా!' అన్నాడు.

'నిజంగా... నాకేం తెలీదు నాన్నా!' వెక్కివెక్కి ఏడుస్తూ... అమాయకంగా చెప్పింది పదిహేను సంవత్సరాల వరలక్ష్మి.

'నాకు తెలుసమ్మా! నువ్వు నా బంగారుతల్లివి! పడుకో!' అన్నాడు ప్రకాశం.

వరలక్ష్మి కళ్లు మూసుకొని నిద్రపోడానికి ప్రయత్నిస్తోంది.

ప్రకాశం... అలాగే మంచానికి చేరగిలపడ్డాడు...

'ఇది... నేను చేసిన పాపం... నేను చేసిన పాపం...' అంటూ పదేపదే గుణిశాడు...

*

పెళ్లి మండపం దీపాలతో వెలిగిపోతోంది. పెళ్లి బాజాలు మాత్రం... జోరుగా మోగిపోతున్నాయి. అంత మోతలోకూడా పిల్లలు, కొందరు పెద్దలుకూడా ఆదమరిచి నిద్రపోతున్నారు.

అర్ధరాత్రి లగ్నాలు పెడితే ఇలాగే ఉంటుంది అనుకున్నాడు ప్రకాశం.

ఏ అర్ధరాత్రి అయినా— ఆడవాళ్లమాత్రం... పట్టు చీరలలో.. అష్ట మహాలక్ష్ముల్లాగా... దేవకాంతలులాగా మెరిసిపోతున్నారు...

'బావా! ఎలావుంది పట్టుచీర?' అంటూ... ఓ భూలోకసుందరి.. ప్రకాశం దగ్గరికివచ్చి అడిగింది.

ఆ అమ్మాయిని చూసి.. అలాగే దిగ్భ్రాంతుడై ఉండిపోయాడు ప్రకాశం.

'ఎవరూ?'...

'నేను బావా! నీ మరదల్ని!! అన్నపూర్ణని!' అంది... ఆ సుందరి.

ఒక్కసారి ఆ అమ్మాయిని కౌగలించుకొని.. బుగ్గలు కసకస..కొరికేయాలనుకున్నాడు ప్రకాశం.

అంతలో... అన్నపూర్ణ...ప్రకాశం కాళ్లకి దండంపెట్టి—

'పట్టుచీర ఎలావుంది బావా?' అని అడిగింది.

ప్రకాశం మామూలు ప్రపంచంలోకి వచ్చి— మరదల్ని దీవించి...

'హేమమాలినిలా ఉన్నావు... 'అన్నాడు.

అంతలో మూడునెలల ఆడపిల్లతో కాంతం అక్కడికి వచ్చి—

'ఆ ఆ! అది హేమమాలిని! మీరు రాజ్‌కపూరు! ముహూర్తానికి వేళయింది. పిల్లని కాస్త పడుకోబెట్టండి

అంటూ... పిల్లని ప్రకాశం చేతికి ఇచ్చి.. గబాగబా వెళ్లిపోయింది. ఆ వెనుకనే అక్కవెనుక అన్నపూర్ణకూడా వెళ్ళిపోయింది.

ప్రకాశం కాసేపు అన్నపూర్ణ వెళ్లినవైపే చూస్తూ నిలబడిపోయాడు.

అన్నపూర్ణ అందం చూసేసరికి ప్రకాశం మతిపోయింది.

'ఆడపిల్ల.. అరటిచెట్టు' అంటే..ఇదే కాబోలు! నిన్న మొన్నటిదాకా.. గౌన్లు వేసుకునే అన్నపూర్ణ... చీరకడితే ఎలా అయిపోయింది?

'ఏరా! చెల్లెలు పెళ్లి జరుగుతూవుంటే మగపెళ్ళివారిలా నుంచున్నావేంటి? వెళ్లి కాస్త సాయం చెయ్యరాదూ!

అంటూ నవ్వుతూనే... గదమాయించి వెళ్ళిపోయాడు ప్రకాశం మేనమామ.

ప్రకాశం... పాపని తీసుకొని.. తన గదిలోకి వెళ్ళి... ముద్దుల కూతుర్ని పడుకోబెట్టాడు.

గదిలో ఎవరూ లేకపోయేసరికి..అతని మనసులో... ఓ బ్రహ్మాండమైన ఆలోచన వచ్చింది.

'ఈ గదిలోకి.. అన్నపూర్ణని తెచ్చుకొని...' అంతటితో ఆగిపోయింది ఆలోచన. ఎందుకంటే లోగడ ఒకసారి... అన్నపూర్ణ పెద్దమనిషి అయిన కొత్తల్లో.. మరదలుకదా అని సరసం ఆడుతూవుంటే... కాంతంవచ్చి గట్టిగా కసిరింది.

'మరదలు అంటే...కన్నకూతురులా చూడండి! కూతురు వరలక్ష్మి ఎంతో... అన్నపూర్ణకూడా అంతే!' అంటూ... రెండు నెలల వరలక్ష్మిని, ఈడొచ్చిన అన్నపూర్ణతో పోల్చింది.

ప్రకాశం కాస్సేపు ఆలోచించి— కాంతం కడుపు... పురుడూ... బాలింత అంటూ...తనని.. ఎండగట్టేసింది. ఇక ఆగలేను... అనుకున్నాడు... పెట్టెతీసి..లో పల్నించి.. రెండు మాత్రలు తీసి.. జేబులో వేసుకున్నాడు. తలుపు దగ్గరగావేసి మెల్లగా బయటకు వచ్చాడు.

మరదలుపిల్ల హుషారుగా... పెళ్ళి పందిట్లో లేడిపిల్లలా చిందులు వేస్తోంది.

రెండు కూల్‌డ్రింకు సీసాలు తీసుకువచ్చి... ఒక సీసాలో రెండు మాత్రలు వేశాడు. బాగా కలిపాడు.

వేటగాడిని వెతుక్కుంటూ వచ్చిన లేడిలాగా... అన్నపూర్ణ... ప్రకాశం దగ్గరకు వచ్చి... 'బావా! బావా! దాహంగా ఉంది! ఒక సీసా నాకు ఇవ్వవూ?' అంటూ... సీసా తీసుకొని... గబగబా తాగేసింది.

ప్రకాశం అలాగే నీరు అయిపోయాడు... వెతకబోయిన తీర్థం ఎదురు రావడం అంటే ఇదే కాబోలు అనుకున్నాడు.

అన్నపూర్ణ కళ్ళు తిరిగి కిందపడితే... ఎత్తుకొని తీసుకుపోవడానికి రెడీగా ఎదురు చూస్తున్నాడు ప్రకాశం.

పెళ్ళి మండపం, బాజాలమోత... ముహూర్తంవేళ

కావడంతో.. ఎవరి గోలలో వాళ్ళు ఉన్నారు.

అంతలో అన్నపూర్ణ మెల్లగా తూలుతూ 'బావా! ఏమిటో కళ్ళు తిరుగుతున్నాయి...' అంటూ వచ్చింది.

'ప్రొద్దుట్నుంచీ... తిరిగి తిరిగి.. పెళ్ళి పనులుచేస్తే.. కళ్ళు తిరగవూ? కాస్సేపు పడుకో...' అన్నాడు ప్రకాశం మరదల్ని తనగదివైపు తీసుకువెళ్తూ.

'ఇప్పుడా? తలంబ్రాలు చూడాలి! పెళ్ళి కొడుకుని ఆట పట్టించాలి!' అంది అన్నపూర్ణ.

'అలాగే... తలంబ్రాలు వేళకి నిన్ను నేను లేపుతాను గా! రా.. పడుకో!..'

'ఇచ్ఛితంగా లేపాలి!' అని అస్పష్టంగా అంటూనే మంచంమీద వాలిపోయింది... అన్నపూర్ణ

ప్రకాశం... మెల్లగా తలుపు లోపలి గడియవేసి... గబగబా ఫేంటు తీసేసి... లుంగీ చుట్టుకున్నాడు.

అన్నపూర్ణ అప్పటికే... పూర్తిగా మత్తులోకి వెళ్ళిపోయింది.

మంచంమీద పడుకున్న ముద్దుల కూతురు వరలక్ష్మిని... మెల్లగా కింద పడుకోబెట్టాడు.

అన్నపూర్ణని కుదిపిచూశాడు— చలనంలేదు.

మెల్లగా అన్నపూర్ణ పట్టుచీరను భద్రంగా విప్పేశాడు — మెల్లగా.. నలగకుండా పట్టుచీరను పక్కన పెట్టాడు. జాకెట్ హుక్స్‌కూడా తీసేశాడు. తెల్లగా మెరిసిపోతున్న లంగానికూడా పక్కకి తొలగించాడు.

ఇక ఆగలేకపోయాడు ప్రకాశం. నరమాంసం మరిగి నపులి... మనిషిని చూసి ఆగలేనట్టుగా... స్త్రీసుఖం తెలిసిన ముగ్గురు పిల్లల తండ్రి అయిన ప్రకాశం... ఆగలేకపోయాడు.

పిచ్చిపిచ్చి వేషాలు అన్నీ వేశాడు. పాలుగారే అన్నపూర్ణ అందాలను జుర్రుకున్నాడు. అన్నపూర్ణ మత్తులోనే కాస్త కదిలింది. మూలిగింది!

మత్తులో ఉన్నా అన్నపూర్ణ ఆ సమయంలో మాత్రం... నరకం అనుభవించే ఉండాలి. అవి లంగామీద అయిన నెత్తురు మరకలే చెప్తాయి. తన పని అయిన తర్వాత తాను చేసిన పాపం తువ్వాలుతో తుడిస్తే పోతుంది... అనుకున్నాడు ప్రకాశం.

జాకెట్ హుక్స్ పెట్టి— లంగా సర్దేసి.. పట్టుచీర కట్టా లనుకున్నాడు. కానీ... కుదరలేదు. అందుకే... పట్టుచీర మతడపెట్టి... నిండుగా కప్పేసి...పసిపిల్ల.. వరలక్ష్మిని... అన్నపూర్ణ పక్కనే పడుకోబెట్టి... తలుపు దగ్గరగావేసి... పాలు తాగిన పిల్లిలా బయటకువచ్చాడు.

అన్నపూర్ణ చూడాలని పరదాపడిన తలంబ్రాలు ఘట్టంలోకి వచ్చింది పెళ్ళి. ప్రకాశం మాత్రం... అన్నపూర్ణ తాగిన డ్రింకు సీసాని గోడచాటునుంచి తీసి... దూరంగా గోడవతలకి విసిరేశాడు.

రెండు నెలల తర్వాత మామగారి ఇంటినుంచి టెలిగ్రాం వచ్చింది...

'అన్నపూర్ణ చచ్చిపోయింది! వెంటనే బయలుదేరిరండి!!' అని.

ప్రకాశం... కాంతంకూడా ఆ వార్తవిని అదిరిపోయారు.


పెద్ద పిల్లలిద్దరినీ పక్కింట్లో అప్పచెప్పి... అయిదు నెలల వరలక్ష్మిని ఎత్తుకొని... పుట్టింటికి బయలుదేరింది కాంతం.

ప్రకాశం రైల్లో కూర్చున్నాడేకానీ... రైలు అతని గుండెలమీదనుంచి పోతున్నట్టుగానే వుంది.

అన్నపూర్ణ ఎలా చచ్చిపోయిందో... తన గురించి ఏం చెప్పిందో అని భయం!!.... కానీ, అన్నపూర్ణ ఏం ఉత్తరం రాయలేదు!... పైగా ఆత్మహత్యకాదుట!!....

ఎక్స్‌కర్షన్‌కి వెళ్లివస్తూ... రైల్లోనుంచి పడిపోయిందట!... అర్ధరాత్రి టాయిలెట్ తలుపు అనుకొని... తలుపుతీసి పడిపోయిందని అన్నారు.

ప్రకాశం, కాంతం వెళ్లిన తర్వాత ఆరోజు సాయంత్రం... రైల్వే పోలీసులు... అన్నపూర్ణ శవం అంటూ... ఒక మూటకట్టి తెచ్చి... తల్లితండ్రులకు



అందించారు.

'అమ్మాయి... ముక్కముక్కలుగా చితికిపోయింది! ఏం చేస్తాం!!' అన్నారు వాళ్ళు.

కనీసం... కన్నకూతుర్ని ఆఖరుసారిగా చూసే అదృష్టం కూడా ఎవరికీదక్కలేదు... పాపం!... ఇది జరిగిన తర్వాత... భార్య కాంతంని పుట్టింట్లో ఉంచేసి... తాను ఇంటికి వచ్చేశాడు ప్రకాశం.

ఆ మూడోరోజున ఆఫీసు అడ్రస్‌కి ప్రకాశానికి ఓ ఉత్తరం వచ్చింది. అది... చచ్చిపోవడానికి ముందు... అన్నపూర్ణ రాసిన ఉత్తరం.

బావా! ఈ ఉత్తరం నీకు అందేసరికి... నేనీలోకంలో ఉండను! నువ్వు పెళ్ళిలో ఆరోజు రాత్రి ఏది చెయ్యకూడదో అది చేశావు!... నేను నీలో మా నాన్నను చూసుకున్నాను! నాన్న లేకపోయినా... నువ్వున్నావు! నీ చెల్లెలు పెళ్ళిలాగే నా పెళ్ళికూడా చేస్తావని భావించాను! కానీ, నన్ను తల్లిని చేస్తావని నేను భావించలేదు! ఎంతో పవిత్రంగా చూసుకున్న ఈ బంధం ఇలా అయిపోతే భరించేంత ధైర్యం నాకులేదు! అందుకే... నా చావువల్ల ఎవరికీ అపకారం జరగకుండా వెళ్ళిపోతున్నాను! నువ్వు నాకో సహాయం చెయ్యాలి! ఇది నా ఆఖరికోరిక! నీ ముద్దుల కూతురు వరలక్ష్మి కోరింది అనుకొని... ఈ ఉత్తరం చించిపారేసెయ్యి!... అక్కని ప్రేమగా చూసుకో! సెలవు! నీ కూతురులాంటి అన్నపూర్ణ.

ఆ ఉత్తరం చదివిన ప్రకాశం... 'అమ్మాయ్...' అంటూ గట్టిగా అరిచాడు!

ఉలిక్కిపడి లేచింది వరలక్ష్మి.

పరిగెత్తుకొని వచ్చింది కాంతం.

పదిహేను సంవత్సరాలు వెనక్కివెళ్ళిన ప్రకాశం... మళ్ళీ ఈ లోకంలో అడుగుపెట్టాడు.

ధారాపాతంగా కళ్ళలోనుంచి నీళ్లు కారుస్తున్న భర్తని చూసి... కాంతం కరిగిపోయింది.

'ఏమండీ! మీరే అలా నీరైపోతే.. మాకు దిక్కెవరు చెప్పండి!!' అంది.

'పాపం! నేను చేసిన పాపం కాంతం!' అన్నాడు అస్పష్టంగా.

'కాంతం! వరలక్ష్మిని లేడీ డాక్టర్ దగ్గరికి తీసుకువెళ్తాను! నువ్వేం కంగారుపడకు! దానికేం తెలీదు! అమాయకురాలు! ఎవరో దుర్మార్గుడు... ఈ పని చేశాడు! పోనీలే... వాడి పాపాన వాడే పోతాడు!' అంటూ... ప్రకాశం... వరలక్ష్మిని తీసుకొని... లేడీ డాక్టర్ దగ్గరకు బయలుదేరాడు.

●